## విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్
27-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 177

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# "ఇజ్రాయిలీల కళ్లు చెమ్మగిల్లాయి"

**"హిందుత్వం-జియోనిజం".. మోడీ ఇజ్రాయిల్ పర్యటనపై ముస్లిం దేశాల మీడియా అక్కసు..**

- మోడీ ఇజ్రాయిల్ పర్యటనపై ప్రపంచం ఆసక్తి..
- మోడీ విజిట్‌పై ముస్లిం దేశాల మీడియా అక్కసు..
- హిందుత్వ-జియోనిజం కలిశాయని విమర్శలు..

భారత ప్రధాని నరేంద్రమోడీ ఇజ్రాయిల్ పర్యటన ప్రపంచదేశాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్, అరబ్ దేశాలలో ఈ పర్యటన పట్ల చాలా ఆసక్తి నెలకొంది. ఇజ్రాయిల్ ప్రధాని మోడీని ఘనంగా స్వాగతించింది. ఇజ్రాయెల్ పార్లమెంట్, నెస్సెట్‌ను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఇలా ఒక భారత ప్రధాని ఆ దేశ పార్లమెంట్‌లో మాట్లాడటం ఇదే మొదటిసారి. ప్రధాని మోడీకి "మెడల్ ఆఫ్ దిన నెస్సెట్"ను ఇజ్రాయిల్ బహూకరించింది. రెండు దేశాలు కూడా తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాయి. అక్టోబర్

- మిగతా 2వ పేజీలో

# పబ్లిక్ స్కూళ్లతో విద్యకు కొత్త బలం

- ప్రతి నియోజకవర్గంలో టీపీఎస్ ఏర్పాటు ప్రతిపాదన
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు సమగ్ర విద్యా నమూనా
- 12వ తరగతిలో మాత్రమే బోర్డు పరీక్షల సూచన
- నర్సరీ నుంచే ఇంగ్లిష్ మాధ్యమం అమలు సిఫారసు




హైదరాబాద్: రాష్ట్ర విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నియోజకవర్గంలో అన్ని వసతులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్)ను స్థాపించాలని రాష్ట్ర విద్యా కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు సుమారు 1,500 మంది విద్యార్థులకు సరిపడే విధంగా సమగ్ర విద్యా కేంద్రాలుగా ఈ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నివేదికలో పేర్కొంది. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా బస్సుల వ్యవస్థ

(మిగతా 2వ పేజీలో)

మిగతా 2లో



# కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే

- ప్రాజెక్టులపై కేటీఆర్, హరీశ్ వ్యాఖ్యలు వాస్తవ దూరమన్న పొంగులేటి
- లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శ
- రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వ్యాఖ్య

2లో

## ఒక్కటైన టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న

- తమ పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న రష్మిక
- విజయ్‌ను 'నా భర్త'గా పరిచయం చేస్తూ భావోద్వేగ పోస్ట్
- ఏళ్లుగా సాగుతున్న ప్రేమ ప్రచారానికి శుభం కార్డు
- విజయ్ వల్లే తాను కలలుగన్న మహిళగా మారానన్న నటి



# భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- జాబితాలో 43 మంది ఐఏఎస్‌లు
- మరో ఇద్దరు నాన్ ఐఏఎస్ అధికారులకు స్థానచలనం
- కొంతమందికి అదనపు బాధ్యతలు
- ఎస్ఐఆర్, జనగణన ముందే విస్తృత మార్పులు




హైదరాబాద్: రాష్ట్రంలో భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 43 మంది ఐఏఎస్‌లతో పాటు మరో ఇద్దరు నాన్ ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్), జనగణన2027 కింద గృహాల గణన కార్యక్రమాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, బదిలీలపై నిషేధం అమల్లోకి రాకముందే ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఫార్ములా ఈకార్ రేసు కేసులో నిందితుడిగా ఉన్న విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను బాధ్యతల నుంచి తప్పించి కొత్త పోస్టింగ్ ఇవ్వలేదు. ఆ శాఖ అదనపు బాధ్యతలను

(మిగతా 2వ పేజీలో)



**ఏపీ మద్యం స్కాంలో కీలక పరిణామం..**

## సిట్ ముందు లొంగిపోయిన ముప్పిడి అవినాశ్ రెడ్డి

- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇవాళ లొంగిపోయిన అవినాశ్ రెడ్డి
- వైసీపీ హయాంలో జరిగిన రూ.3,500 కోట్ల స్కాంలో ఈయన ఏ7 నిందితుడు
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ నేతృత్వంలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

2లో

# బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం: కేటీఆర్

- వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్
- 60 ఎకరాల భూమిపై ముగ్గురు మంత్రుల కన్ను పడిందని ఆరోపణ
- పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చేశారని మండిపాటు

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క,





# దక్షిణాదిపై జనసేన గురి

- 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి
- మూడో విడత సభ్యత్వ నమోదుకు జనసేన శ్రీకారం
- ఏపీ, టీజీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఉద్యమి, సాధక్, ప్రదాత పేర్లతో మూడు వర్గాలుగా సభ్యత్వాలు

# బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం

పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులే ఈ అక్రమాలకు సూత్రధారులని కేటీఆర్ ఆరోపించారు. సుమారు 60 ఎకరాల విలువైన భూదాన్ భూములపై మంత్రుల కన్ను పడిందని, వారి అక్రమ సంపాదన కోసమే పేదలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు నేరుగా ఇక్కడికి వచ్చి బాధితులకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏ తప్పు జరగనప్పుడు ఆర్డీవోను ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించిన ఆయన, ఒక అధికారిని బలిపశువు చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. పేదల ఉసురు తగిలి తీరుతుందని, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రుల వైఖరిని అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. పట్టాలు సక్రమంగా ఉన్నా, కేవలం కాంగ్రెస్ నేతల వంకర బుద్ధితోనే ఈ దాడులు జరిగాయని ధ్వజమెత్తారు. “ఒకప్పుడు దేశంలో ఒరిజినల్ గాంధీలు ఉండేవారు, ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు తయారయ్యారు“ అంటూ ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చిన పాపం మంత్రులను విడిచిపెట్టదని అన్నారు.

# కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. ప్రాజెక్టులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ దూరమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యమని ఆయన ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 1.08 లక్షల కోట్ల అంచనాతో నిర్మించి, కేవలం 110 టీఎంసీల నీటిని మాత్రమే అందుబాటులోకి తీసుకురావడం గత పాలకుల అసమర్థతకు నిదర్శనమని పొంగులేటి మండిపడ్డారు. ఎన్నికలకు ముందే బ్యారేజీలు కుంగిపోయాయని అన్నారు. ఆ తప్పిదాల నుంచి తప్పుకోవడానికే ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీల మధ్య ‘ఫెవికాల్ బంధం‘ ఉందన్న విషయం బహిరంగ రహస్యమేనని, అందుకే వారు ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సలహాలు ఇవ్వాల్సింది పోయి, కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం దురదృష్టకరమని పొంగులేటి అన్నారు. తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడుతుందని, గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది రైతులకు మేలు చేకూర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు.

# దక్షిణాదిపై జనసేన గురి

రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం జనసేనాని పవన్ కల్యాణ్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష్యంగా, ‘మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్‘ అనే శక్తిమంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు నేడు జనసేన శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పిఠాపురం నియోజకవర్గానికే పరిమితమైన ఈ కార్యక్రమం, నేటి నుంచి విస్తృత రూపం దాల్చనుంది. కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలోనూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈసారి క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ. 500 నుండి రూ. 400కు తగ్గించి సామాన్యులకు మరింత చేరువయ్యే ప్రయత్నాన్ని జనసేన చేస్తోంది. కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది.

# పబ్లిక్ స్కూళ్లతో విద్యకు కొత్త బలం

ఉండాలని కూడా సిఫారసు చేసింది. ఈ మేరకు రూపొందించిన విద్యా విధాన పత్రాన్ని కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించి, ముఖ్యాంశాలను మీడియా ముందు వెల్లడించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించాలని కమిషన్ అభిప్రాయపడింది. మొదటి తరగతి నుంచే తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ భాషలను సమన్వయంగా బోధించే విధానాన్ని అమలు చేయాలని సూచించింది. చిన్న వయస్సు నుంచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన ఉండటం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగకరమని నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం 6 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉన్న నిర్బంధ విద్య పరిమితిని 3 నుంచి 18 సంవత్సరాల వరకు విస్తరించాలని సిఫారసు చేసింది. అలాగే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సును రద్దు చేసి, బి.ఎడ్‌ను ప్రాథమిక (నర్సరీ5వ తరగతి), ద్వితీయ (612వ తరగతి) స్థాయిలుగా విభజించాలని సూచించింది. విద్యార్థుల పోషణను దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజన పథకానికి కేటాయించే వ్యయాన్ని పెంచాలని, మెనూలో గుడ్డు మరియు అరటిపండు తప్పనిసరిగా చేర్చాలని తెలిపింది. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు 12వ తరగతిలో మాత్రమే బోర్డు పరీక్షలు నిర్వహించాలని ప్రతిపాదించింది. ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే ఈఏపీ సెట్‌ను రద్దు చేసి, ఇంటర్ మార్కుల ఆధారంగానే అడ్మిషన్లు ఇవ్వాలని సూచించింది. ప్రైవేట్ జూనియర్ కళాశాలల పేరిట జరుగుతున్న కోచింగ్ వ్యాపారాన్ని నిషేధించాల్సిన అవసరం ఉందని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఉన్నత విద్యా రంగంలో ఖాళీగా ఉన్న సుమారు 72 శాతం రెగ్యులర్ అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కమిషన్ సూచించింది. పాఠశాలలు, కళాశాలల ప్రమాణాలను అంచనా వేయడానికి ‘తెలంగాణ ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ అథారిటీ’ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించేందుకు చట్టబద్ధమైన నియంత్రణ కమిషన్ ఏర్పాటు అవసరమని పేర్కొంది. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 18 శాతం కేటాయించాలని సిఫారసు చేసింది. ఈ విద్యా విధానం అమలుకు ఏడేళ్ల రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిన కమిషన్, దాని ద్వారా సుమారు రెండు వేల పాఠశాలలను అభివృద్ధి చేయవచ్చని వివరించింది.

# “ఇజ్రాయిలీల కళ్లు చెమ్మగిల్లాయి”

(మొదటి పేజీ తరువాయి)

07, 2023న ఇజ్రాయిల్‌పై హమాస్ చేసిన దాడిని ప్రధాని మోడీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ బాధల్లో భారత్ అండగా ఉంటుందని చెప్పారు. యూదు, హిందూ ధర్మాల సారూప్యాన్ని కొనియాడారు. అరబ్ దేశాలతో ఇజ్రాయిల్ చేసుకున్న “అబ్రహం ఒప్పందాన్ని” ప్రధాని ప్రశంసించారు. 2ఖ2 (భారతదేశం–ఇజ్రాయెల్, యునైటెడ్ స్టేట్స్–యుఎఇ),×వీజుజ (భారతదేశం–మధ్యప్రాచ్యం–యూరప్ ఆర్థిక కారిడార్) వంటి వేదికల ద్వారా భారత్–ఇజ్రాయిల్ సహకారాన్ని పెంచుకోవాలని మోడీ పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే.. గల్ఫ్, మిడిల్ ఈస్ట్‌లోని ఇస్లాం దేశాల మీడియా ప్రధాని మోడీ ఇజ్రాయిల్ పర్యటనపై తమ అక్కసును వెళ్లగక్కాయి. “భారతదేశ ప్రధాని మోడీ నెస్సెట్‌లో ఇజ్రాయెల్‌ను బహిరంగంగా ప్రశంసించారు, ఇది గాజా యుద్ధం కారణంగా అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న నెతన్యాహుకు ప్రధాన దౌత్య విజయంగా పరిగణించబడుతుంది.” అని టర్కిష్ మీడియా సంస్థ టీఆర్టీ వరల్డ్ నివేదించింది. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రకటించిన నేరస్తుడు నెతన్యాహును మోడీ ఆలింగనం చేసుకున్నారు. హమాస్‌ను ఖండించారు. కానీ గాజా గురించి ప్రస్తావించలేదు. గాజాలో ఇజ్రాయిల్ చేసిన మరణాలు, భారీ నష్టాల గురించి మోడీ మౌనంగా ఉన్నారు” అని నివేదించింది. “ఈ పర్యటన భారతదేశ సాంప్రదాయ పాలస్తీనా అనుకూల విధానం నుంచి ఒక ప్రధాన సైద్ధాంతిక మార్పును సూచిస్తుంది. గాజాలో మానవతా సంక్షోభం కన్నా వ్యూహాత్మక లాభాలకే ఎక్కువ ప్రాధాన్తయ ఇచ్చారు. నెతన్యాహూ, మోడీ, ఇద్దరూ



జాతీయవాదు, ప్రజాదరణ పొందిన వారు. కాశ్మీర్, పాలస్తీనా, వెస్ట్ బ్యాంక్ వంటి వివాదాలు రెండు దేశాలకు ఉన్నాయి” అని అల్ జజీరా కవరేజ్ ఇచ్చింది.

మిడిల్ ఈస్ట్ ఐ మీడియా.. “ నెస్సెట్‌లో మోడీ ప్రసంగం భారత్ దీర్ఘకాలిక విదేశాంగ విధానం నుంచి నిష్క్రమణను సూచిస్తుంది. హిందుత్వ–జియోనిజం మధ్య సైద్ధాంతిక కలయికకు నిదర్శనం” అని రాసింది. “ఇజ్రాయిల్ గాజాలో సైనిక కార్యకలాపాలు కొనసాగిస్తున్న సమయంలో మోడీకి ఆ దేశ పార్లమెంట్‌లో స్టాండింగ్ ఒవేషన్ కేవలం లాంఛనప్రాయం కాదు. రాజకీయ సందేశం. యుద్ధ నేరాల ఆరోపణల నేపథ్యంలో మోడీ ఆ దేశానికి వెళ్లడం ద్వారా ఇజ్రాయిల్ పూర్తిగా ఒంటరిగా లేదని సూచిస్తుంది” అని పాలస్తీనా క్రానికల్ రాసింది.

ప్రధాని మోదీ ప్రసంగం గురించి పాకిస్తాన్ వార్తాపత్రిక డాన్ .. “తన ప్రసంగంలో, గాజాలో రెండు సంవత్సరాలకు పైగా జరిగిన యుద్ధంలో మరణించిన వేలాది మంది పాలస్తీనియన్ల గురించి మోడీ ప్రస్తావించలేదు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం భారతదేశం చేసే ప్రతి ప్రయత్నానికి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. ఈ పర్యటనలో ఆయన ఏ పాలస్తీనా నాయకులను కలవలేదు.” అని రాసింది.

# ఒక్కటైన టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న



కొన్నేళ్లుగా సాగుతున్న ప్రేమ ప్రయాణానికి అధికారికంగా ముగింపు పలుకుతూ, సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శుభవార్తను నటి రష్మిక మందన్న స్వయంగా ప్రకటించారు. తన ప్రియుడు, స్టార్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు నడిచానని, ఇకపై అతడే తన భర్త అని ప్రపంచానికి పరిచయం చేశారు. తమ సంప్రదాయ వివాహ వేడుకకు సంబంధించిన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంటూ, విజయ్‌పై తనకున్న ప్రేమను అక్షర రూపంలో ఆవిష్కరించారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. “హాయ్ మై లవ్స్.. ఇప్పుడు మీకు నా భర్తను పరిచయం చేస్తున్నాను! మిస్టర్ విజయ్ దేవరకొండ!!“ అంటూ రష్మిక తన సుదీర్ఘ పోస్ట్‌ను ప్రారంభించారు. “నిజమైన ప్రేమంటే ఎలా ఉంటుందో, మనతో మనం ప్రశాంతంగా ఉండటం ఎలాగో నాకు నేర్పించిన వ్యక్తి ఇతడే. పెద్ద కలలు కనడం సరైందేనని, నేను ఊహించిన దానికంటే ఎక్కువే సాధించగలనని ప్రతిరోజూ నాకు గుర్తుచేస్తూ, నిరంతరం ప్రోత్సహించిన వ్యక్తి“ అని విజయ్ తన జీవితంలో పోషించిన పాత్రను వివరించారు. అతడి గురించి ఓ పుస్తకమే రాయొచ్చని చమత్కరించారు. ఓ మహిళగా నేను ఎలా ఎదగాలని అనుకున్నానో, ఆ విధంగా మారగలిగానంటే అందుకు విజయ్ నే కారణమని స్పష్టం చేశారు. “అందరిముందు డ్యాన్స్ చేయకుండా నన్ను ఎప్పుడూ ఆపలేదు. స్నేహితులతో కలిసి ప్రయాణం చేయడం ఎంత అద్భుతంగా ఉంటుందో చూపించాడు. నేను ఈ రోజు ఇలా ఉన్నానంటే, దాని వెనుక ఉన్నది అతడే. నేను నిజంగా ఆశీర్వదించబడ్డాను“ అని పేర్కొన్నారు. తన జీవితంలోని ప్రతీ ఘట్టానికి ఇప్పుడు ఓ అర్థం వచ్చిందని రష్మిక భావోద్వేగంతో తెలిపారు. “ఇప్పుడు నా విజయాలు, కష్టాలు, సంతోషం, బాధ, ఆనందం.. నా జీవితంలోని ప్రతిదీ మరింత అర్థవంతంగా మారింది. ఎందుకంటే వాటన్నింటికీ సాక్షిగా, అందులో అతిపెద్ద భాగంగా నువ్వు నా పక్కన ఉన్నావు“ అని రాసుకొచ్చారు. విజయ్‌తో కొత్త జీవితాన్ని ప్రారంభించడంపై తన ఉత్సాహాన్ని దాచుకోలేకపోయారు. “నీ భార్యగా మారడానికి, నీ భార్య అని పిలిపించుకోవడానికి నేను చాలా చాలా చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. ఇక ఫుల్ పార్టీ టైమే!! మనం కలిసి అత్యద్భుతమైన జీవితాన్ని గడుపుదాం! ఐ లవ్ యూ“ అంటూ తన పోస్ట్‌ను ప్రేమగా ముగించారు. రష్మిక షేర్ చేసిన ఈ ఫెయిరీ టేల్ వెడ్డింగ్ ఫోటోలు చూసి అభిమానులు, సినీ ప్రముఖులు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

### ఏపీ మద్యం స్కాంలో కీలక పరిణామం..

# సిట్ ముందు లొంగిపోయిన ముప్పిడి అవినాశ్ రెడ్డి

ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏడో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డి ఇవాళ విజయవాడలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట లొంగిపోయారు. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించి, ఈ నెల 26లోగా లొంగిపోవాలని ఆదేశించిన రెండు రోజులకే ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, అవినాశ్ రెడ్డి కచ్చితంగా లొంగిపోయి దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలన్న ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, ట్రయల్ కోర్టులో రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు స్వేచ్ఛనిచ్చింది. అంతకుముందు ఏపీ హైకోర్టు ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయడంతో అవినాశ్ రెడ్డి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019–24) ఎక్సైజ్ పాలసీని మార్చి, డిస్టిలరీల నుంచి ముడుపులు స్వీకరించడం ద్వారా సుమారు రూ.3,500 కోట్ల కుంభకోణం జరిగిందని ప్రధాన ఆరోపణ. మద్యం సరఫరాదారుల నుంచి కమీషన్ల రూపంలో వసూలు చేసిన డబ్బును అవినాశ్ రెడ్డి విదేశాలకు తరలించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. ఆయన దేశం విడిచి పారిపోయాడని, ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి ఇందుకు సహకరించాడని ప్రాసిక్యూషన్ గతంలో కోర్టుకు తెలిపింది.ం2024లో టీడీపీ–ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కుంభకోణంపై కేసు నమోదైంది. తొలుత ఎక్సైజ్ శాఖ అధికారి ఫిర్యాదుతో సీఐడీ దర్యాప్తు ప్రారంభించగా, తర్వాత ప్రభుత్వం కేసును లోతుగా విచారించేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో ఐపీసీ, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద మంగళగిరి సీఐడీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వైసీపీ నేతలు తమకు అనుకూలమైన నూతన మద్యం పాలసీని ప్రోత్సహించి, కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి, డిస్టిలరీ కంపెనీల నుంచి ముడుపులు స్వీకరించారని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగించారని సిట్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఈ కేసులో పలువురు ఎంపీలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, డిస్టిలరీ కంపెనీల యజమానులను కూడా సిట్ నిందితులుగా చేర్చింది.

# వైసీపీ.. వాకౌట్ అండ్ టాకౌట్ పార్టీ

## రాయలసీమపై నిజస్వరూపం బట్టబయలు

### మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు

అమరావతి: వైసీపీ.. వాకౌట్ అండ్ టాకౌట్ పార్టీగా మారిందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. జగన్ అండ్ కో నిజస్వరూపం ఇప్పుడు రాయలసీమ ప్రజలందరికీ తెలిసిపోయిందన్నారు. సభలో రాయలసీమ ఎత్తిపోతల విషయంలో ప్రశ్నవేసి.. చివరకు వైసీపీనే ఇరకాటంలో పడిందని సెటైర్లు గుప్పించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. వైసీపీ నేతలు అనుకున్నది తాము చెప్పాలంటే ఎలా చెబుతామని ప్రశ్నించారు. వారు అడిగిన అన్ని అంశాలనూ తాము చర్చకు పెట్టామని స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్, అగ్రికల్చర్ వంటి అన్నిఅంశాలపై చర్చ పెట్టామని తేల్చిచెప్పారు. టీటీడీ లడ్డూ అంశంపై వాస్తావాలు తెలియజేయాలని.. ప్రతిపక్షం లేకపోవడంతో.. ధూళిపాళ నరేంద్ర లేఖ రాశారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. సభ నిబంధనలు, సాంప్రదాయాలు తాము పాటిస్తున్నామని స్పష్టం చేశారు. తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకంపై వైసీపీ కనీసం నోటీసు ఇవ్వలేదని ఆగ్రహించారు. సభలో రచ్చ చేయాలనేదే వాళ్ల ఉద్దేశం అని.. చర్చ జరగాలని కాదని విమర్శించారు. ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తున్నామని చెప్పినా.. వారు ఎందుకు పారిపోతున్నారని దెప్పిపొడిచారు. తమ ప్రభుత్వం వారికన్నా ముందుగానే వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తామని చెబుతోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రేపు (శుక్రవారం) అగ్రికల్చర్ మీద చర్చ చేస్తామని తెలిపారు. వచ్చే నెల 4వ తేదీన లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటలు వరకూ కూడా కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధమని ఈరోజే చెప్పామని ప్రస్తావించారు. వైసీపీ నేడు ఆత్మరక్షణలో పడిందని విమర్శించారు.

# భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్‌కు అప్పగించారు. దేవాదాయ శాఖలో బదిలీల వ్యవహారంపై ఆరోపణలు రావడంతో ఆ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్. హరీశ్‌ను తప్పించారు. తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) ఎండీ జి. ఫణీంద్రారెడ్డిని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు. టీజీఎంఎస్ఐడీసీ ఎండీగా అదనపు బాధ్యతలను గౌరవ్ ఉప్పల్‌కు అప్పగించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్‌ను నియమించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా ఎన్. శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా ఈ. శ్రీధర్‌ను నియమించారు. తెలంగాణ భవన్ కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా బి. విజేంద్రను నియమించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా అద్వైత్‌కుమార్ సింగ్, యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్‌గా ఎం. హనుమంతరావు, నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా ఎం. సిక్తా పట్నాయక్‌ను నియమించారు. జనగామ జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా సంతోష్ బీఎం, వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రతీక్ జైన్, హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ షబరీశ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇతర జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు, అదనపు కలెక్టర్లు, ప్రత్యేక కమిషనర్లు తదితర స్థాయిల్లోనూ విస్తృత మార్పులు చోటుచేసుకున్నాయి. కొంతమందికి అదనపు బాధ్యతలు అప్పగించగా, కొంతమందిని స్థానిక పరిపాలనా విభాగాలకు బదిలీ చేశారు. ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా పి. కాత్యాయినిదేవిని నియమించగా, ఆ బాధ్యతలను తరువాత డి. దివ్యకు అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా పరిపాలనలో వేగం, సమన్వయం పెంపు లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# ప్రకృతి రక్షించుకుందాం

## వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ పిలుపు



**భువనగిరి, ఫిబ్రవరి 26(ప్రభాత సూర్య ):** వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియజేసినారు. గురువారం ప్రకృతి రక్షించుకుందాం మనే నినాదంతో విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు, రచయితలు, అంబేద్కర్ వాదులు, ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు, రమేష్ మాట్లాడుతూ సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు. యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు, భూమి, పకృతి , సంపద కుందే హక్కును రాజ్యాంగాన్ని కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి పెట్టడానికి మూఢత్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, సామ మల్లారెడ్డి, శ్రీనివాస చారి, జిట్ట భాస్కర్ రెడ్డి, కొడారి వెంకటేష్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, కొండమడుగు నరసింహా, మాటూరు బాలరాజు, దాసరి పాండు, మాయ కృష్ణ, లావుడియా రాజు, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, ఈర్ల పల్లి ముత్యాలు, వనం ఉపేందర్, గంధమల్ల మాతయ్య, సిహెచ్. లక్ష్మి, కొండమడుగు నాగమణి, రాహుల్, బాలయ్య, మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మామడలో భారీ అగ్నిప్రమాదం..కాలి బూడిదైన జీవితకాలపు సంపాదన..!

### ఫ్రిడ్జ్ పేలి ఇంటికి నిప్పంటుకున్న వైనం.. ప్రాణనష్టం తప్పినా తీవ్ర ఆస్తి నష్టం

### కులమతాలకు అతీతంగా స్థానికుల సాహసం.. ఆపద్బాంధవులుగా మారిన వైనం

ప్రభాత సూర్య ఫిబ్రవరి 26 నిర్మల్ జిల్లా ప్రతినిధి:- మండల కేంద్రంలో గురువారం ఊహించని విషాదం చోటుచేసుకుంది. స్థానిక గ్రామానికి చెందిన రేణి రవీందర్ ఇంట్లో ఫ్రిడ్జ్ ఒక్కసారిగా పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఇంట్లో నుంచి దట్టమైన పొగలు రావడం గమనించిన స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన జరిగిన సమయంలో అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, దీనివల్ల పెను ప్రాణనష్టం తప్పింది. కానీ, ఈ ప్రమాదంలో రవీందర్ కుటుంబం కోలుకోలేని విధంగా నష్టపోయింది. సొంతంగా కొత్త ఇల్లు నిర్మించుకుందామని ఎన్నో ఏళ్లుగా రేయింబవళ్లు కష్టపడి కూడబెట్టుకున్న సుమారు ఐదు లక్షల రూపాయల నగదు అగ్నికి ఆహుతైంది. వాటితో పాటు కుటుంబానికి చెందిన రెండు తులాలకు పైగా బంగారు ఆభరణాలు, పలు కీలకమైన ఆస్తి పత్రాలు, ఇతర ధ్రువపత్రాలు, ఇంటి సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలి బూడిదయ్యాయి.

?మరోవైపు ఆపద సమయంలో స్థానికులు చూపిన చొరవ అందరికీ ఆదర్శంగా నిలిచింది. మంటలు అంటుకున్న వెంటనే చుట్టుపక్కల వారు అప్రమత్తమయ్యారు. కులమతాల తేడాలను పక్కనపెట్టి స్థానికులంతా ఒక్కటై మంటలను ఆర్పేందుకు శ్రమించారు. తమ పక్క ఇళ్లలోని నీటి పైపుల ద్వారా మంటలపై నీళ్లు చల్లి, అవి చుట్టుపక్కల ఇళ్లకు మరింతగా వ్యాపించకుండా సాహసోపేతంగా అదుపు చేశారు. స్థానికులు చూపిన ఈ సమయస్ఫూర్తి, గొప్ప మానవత్వం వల్ల మరింత ఆస్తి నష్టం తప్పింది. అయితే, తమ కళ్లెదుటే జీవితకాలపు సంపాదన అంతా కాలిపోవడంతో రవీందర్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని తీవ్రంగా కలచివేసింది. కట్టుబట్టలతో మిగిలిన ఆ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో నల్గొండ జిల్లా బీసీలకు అవకాశం కల్పించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (ఫిబ్రవరి 26)ప్రతినిధి :** రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో నల్గొండ జిల్లా బీసీలకు శాతం అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో ప్రాధాన్యత కలిగిన మరియు అధిక శాతం పదవులను ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించారని నియమిత పదవులలో కూడా బీసీలకు అవకాశం ఇవ్వకపోతే ఎలా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నాం. పేరుకే సామాజిక న్యాయం అని చెప్పుకొని తిరుగుతూ చేతల్లో చూపించకుంటే ఎట్లా అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని నమ్ముకుని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన బీసీలకు మొదటగా మీ చేతిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్ పదవులను బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఇచ్చి బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని నల్గొండ జిల్లాలో పార్టీలు మారిన అగ్రకులాలకు పదవులు ఇస్తున్నారు గాని మొదటి నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ బీసీలకు మాత్రం ఎలాంటి న్యాయం జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నల్గొండ జిల్లాలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం

## మహిళలు కుట్టు మిషన్స్, శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ ఫిబ్రవరి 26:-( ప్రభాత సూర్య) :** వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో 50 శాతం సప్సిడితో మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ చేసి ఉచిత శిక్షణ కేంద్రాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్స్ అందిస్తూ వారికి శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పించి మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం కృషితో జీవిస్తూ ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్స్ శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా బలపడేందుకు ప్రయత్నం చేస్తున్న గ్రామ స్వరాజ్య సంస్థని అభినందించారు. మహిళలు అందరూ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని స్వయం కృషితో జీవిస్తూ ఆర్థికంగా బలపడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ స్వరాజ్యం సంస్థ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు..



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోడు పంపిణీ

**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి26:**గట్టుప్పల్ మండలం నామపురం గ్రామంలోమునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో గట్టుప్పల మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో నామాపురం గ్రామం నుండి 15 మంది వైద్య పరీక్షలకు వెళ్ళినారు వారికి కంటి వైద్య పరీక్షల అనంతరం అందరికీ కంటి అద్దాలను ఈరోజు నామాపురం గ్రామంలో పంపిణీ బీమనపల్లి రామయ్య సర్పంచ్ అధ్యక్షతన మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురిగి యాదయ్య మాజీ ఉపసర్పంచ్, జాజుల యాదయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు , బొడ్డు జగన్ వైస్ చైర్మన్,చెనగోని యాదయ్య మాజీ వైస్ చైర్మన్ దేవాలయకమిటీ, సురిగి వెంకటేష్, నందగిరి కృష్ణయ్య, రావుల చిన్న మారయ్య, భీమనపల్లీ యాదయ్య, సొల్లేటి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఎస్ సిఎన్ జి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

### పెట్రోల్ బంకుల జిల్లా అధ్యక్షుడు

చంద్రశేఖర్ రెడ్డి





**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో నేషనల్ హైవే కృష్ణా నది సమీపంలో పెట్రోల్, డీజిల్‌తో పాటు సిఎన్‌జి గ్యాస్ అందుబాటులోకి వచ్చింది. భారత్ పెట్రోలియం లో భాగంగా మెగా గ్యాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్‌ను పెట్రోల్ బంక్ ల జిల్లా అధ్యక్షుడు.ఎస్ఎస్ ఎంట్రప్రజెస్ పెట్రోల్ బంక్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి మెగా గ్యాస్ కంపెనీ మేనేజర్ వికాస్ తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిఎన్‌జి వాహనాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే నేషనల్ హైవే పైన దీని దీని ప్రారంభించామని సిఎన్జి గ్యాస్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఆటోడ్రైవర్ల వాహన యజమానులకు సూచించారు. కార్యక్రమములో కంపెనీ అధికారులు వాహన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల దెబ్బకు వంగిన స్తంభాలు... ప్రమాదం తప్పించిన చర్యలు

### గంగారం గ్రామంలో విద్యుత్ సమస్యలపై స్పందన....

### విజ్ఞప్తి మేరకు రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ.....



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : వర్షాల ప్రభావంతో గంగారం గ్రామంలో పలుచోట్ల విద్యుత్ స్ ్ ం బ ా ల ు వంగిపోవడం, తీగలు దిగువకు వేలాడుతూ ప్రమాద సూచనగా మారడం గ్రామస్తుల్లో ఆందోళన కలిగించింది. గాలి, వాన పెరిగితే ఎప్పుడైనా అపాయం సంభవించే పరిస్థితి నెలకొంది. గ్రామ సమస్యను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వంగిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ప్రతిష్ఠించారు. దెబ్బతిన్న విద్యుత్ తీగలను మార్చి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేశారు. సహాయ ఇంజినీరు హుస్సేన్ ఆధ్వర్యంలో లైన్మెన్ రాజు, సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని సహకరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్ పనులను పరిశీలించారు. విద్యుత్ ప్రమాదాలకు దారి తీసే పరిస్థితులు తొలగించడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా క్రమం తప్పని తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉంది.

## నారాయణ పాఠశాలలో విద్యార్థుల ప్రాజెక్టు ల రూపకల్పన :ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణం హైదరాబాద్ రోడ్డులో గల నారాయణ పాఠశాలలో గురువారం జరిగిన విద్యార్థుల ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ విద్యార్థుల నేతృత్వం లో జరిగిన ఈ ప్రాజెక్టు రూపకల్పన సమావేశానికి ముఖ్య అతిథిగా ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగినది. విద్యార్థులకు సృజనాత్మకత, మరియు నైపుణ్యాన్ని నేర్పించవచ్చని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల అభిలాష పెంపొందించే విధంగా ఇలాంటి ప్రాజెక్టులు ఎన్నో తయారు చేపిస్తామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అని గుర్తు చేశారు. నారాయణ పాఠశాల అంటేనే డూయింగ్ బై లెర్నింగ్ అని మాట్లాడారు. ఇలాంటి ప్రాజెక్టులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య , కోఆర్డినేటర్ ప్రమీల, వైస్ ప్రిన్సిపల్ ఆఫ్రీన్ , కవిత, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.



# కుమ్మెర ఘటనకు కారణమైన హంతకులందరిని అరెస్టు చేయాలి

## వ్యకాస రాష్ట్ర కార్యదర్శి ..నారి ఐలయ్య డిమాండ్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 26:-( ప్రభాత సూర్య):** నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర జాతరలో ఒక కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ పెత్తందారులు వారి పట్ల అనుసరించిన తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని 2 నెలల పసికందు మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి భరోసా, ఆర్థికంగా సహాయం అందిం చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు.గురువారం మిర్యాలగూడ పట్టణంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల ఆయన మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డిలపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతర పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారం ప్రదర్శించడం వల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి చెల్లిస్తాం కానీ రసీదు ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారన్నారు.తన భర్తను కొట్టవద్దని



తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదన్నారు. రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారన్నా రు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంట కనిపెట్టారని చెప్పారు. చట్టం ముందు అందరూ సమానులేనని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెరమళ్ళ సుకన్య, వ్యకాస నాయకులు కందుకూరి రమేష్, రెమిడాలబిక్షం, పూలమ్మ అలివేలు, సీతారాములు ప్రజా సంఘాల నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, దైద శ్రీనివాసు పాల్గొన్నారు.

### 8 మంది నిందితులపై హత్యా కేసు పెట్టాలని

# ప్రజాసంఘాల డిమాండ్

### తుకారాం రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలగించాలి

### బాధితులకు కోటి రూపాయలు, ఇల్లు , ఉద్యోగం కల్పించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26(ప్రభాత సూర్య):** రవీంద్రభారతిలో బహుజన ప్రజా శక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ , తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ , బహుజన ప్రజా శక్తి చాంద్రాయణ గుట్ట ఇంచార్జి పైస నర్సింగరావు, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఎరుపుల విష్ణు కుమార్ హాజరయ్యారు. బహుజన ప్రజా శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు రోడ్లపైకి వచ్చి నల్ల జెండాలతో ధర్నాలు, నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు, చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం



వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధంకై ప్రజాసంఘాలు ఐక్యమై ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వారన్నారు. దోషులపై అత్యా కేసు పెట్టాలని కేసుని తప్పుదారి పట్టిస్తున్న పోలీసులు డిఎస్పి, సిఐ,ఎస్ఐ, ని తొలగించాలని ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహకారం ఒక ఇల్లు, ఉద్యోగం కల్పించాలి. విలేకరుల సమావేశంలో వారన్నారు.

# సత్యం బాబు కుటుంబానికి బేతెస్థ ఫౌండేషన్: బియ్యం పంపిణీ



- మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్
- పరామర్శించిన బిషప్ దుర్గం ప్రభాకర్
- తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

**నల్గొండ ప్రభాత సూర్య :** ఫిబ్రవరి గురువారం అనంతగిరి మండల కేంద్రంలో గ్రేస్ గాస్పల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సీనియర్ పాస్టర్ ఉప్పెల్లి సత్యం బాబు (48 ) ఇటీవల కాలంలో ద్వారాకుంట గ్రామ సమీపంలో రోడ్డు యాక్సిడెంట్ లో ప్రమాదవశత్తు మరణించడం బాధాకరం అనీ, సూర్యాపేట జిల్లాలో మంచి సేవకులను కోల్పోవడం బాధాకరం అనీ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. వారికి భార్య ఉప్పెల్లి కాంతమ్మ (42),పెద్ద కుమార్తె జ్యోష్ణ మణి (22),ఉప్పెల్లి అలేఖ్య (18) కుమారుడు ఉప్పెల్లి నవజీవన్ (16) మరియు పాస్టర్ సత్యం బాబు తండ్రి ఉప్పెల్లి యోసేపు తల్లి ఉప్పెల్లి మాణిక్యమ్మ వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి, బేతెస్థ ఫౌండేషన్ తరుపున మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ క్వింటా బియ్యం ఇచ్చి చేయూత అందించారు.అనంతరం పాస్టర్ మాడుగుల సుందర్ రావు మాట్లాడుతూ బేతెస్థ ఫౌండేషన్ ను అభినందించారు. పాస్టర్ సత్యం బాబు కి అనంతగిరి, కోదాడ, చీమ్మిర్యాల, పాలరాం గ్రామాలలో పరిచర్య చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ ధరవత్ దానియేలు,కోదాడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఈ. రాజేష్,బ్రదర్ కంచపోగు రామారావు,రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.ఏర్పుల క్రీస్తోఫర్,పాస్టర్ జాన్ మార్క్,పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు


## రోడ్డు భద్రతపై పోలీసుల దృష్టి.. డ్రైవర్లకు అవగాహన...

మాదాపూర్ ప్రభాత సూర్య : నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ కార్పొరేట్ కార్యాలయంలో డ్రైవర్లు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో మాధాపూర్ ట్రాఫిక్ పీఎస్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్‌ఐ శ్రీకాంత్, ఆర్‌ఎస్‌ఐ రాఘవేందర్ మరియు సిబ్బంది పాల్గొని వేగ నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, రోడ్డు ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సీట్‌బెల్ట్--హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై వివరించారు. పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తూ రక్షణాత్మక డ్రైవింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.




# జాతర ప్రచార రథాలకు ఘనంగా శ్రీకారం

### శ్రీ రామలింగేశ్వర స్వామి నామస్మరణతో మార్మోగిన గ్రామ వీధులు



**వేములపల్లి ఫిబ్రవరి 26 ప్రభాత సూర్య న్యూస్:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయుల కాలం నాటి అపూర్వ చరిత్ర కలిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వార్షిక జాతర మహోత్సవాల ప్రచార రథాలను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పిల్లల సందీప్‌తో కలిసి దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ స్వామివారి ఆశీస్సులతో జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ మాట్లాడుతూ---పురాతన కాలం నుండి ఆమనగల్లు గ్రామానికి దైవిక వైభవాన్ని చాటుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి చరిత్ర, మహిమలు ప్రచార రథాల ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి చేరనున్నాయని తెలిపారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు శ్రద్ధతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు.శివనామస్మరణతో గ్రామ వీధులు మార్మోగగా, "ఓం నమః శివాయ" నినాదాలతో భక్తుల హృదయాలు పరవశించాయి. జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. స్వామివారి కృపతో గ్రామంలో సుఖశాంతులు నెలకొని, పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాలెం రాజు, ధర్మకర్తలు బచ్చు జానయ్య, ముత్యాల వెంకటయ్య, కత్తుల లింగయ్య, పళ్ళ శేఖర్, కోల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెరుమాండ్ల నగేష్, వల్లంపట్ల వెంకన్న, నాయకులు బంటు చుక్కయ్య గౌడ్, మేక మాణిక్యం, సలి కొలికోలిమిలా బిక్షమాచారి, వల్లంపట్ల కోటయ్య, మెరుగు అరుణ్, పేర్ల శంకర్, పేర్ల గోపి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# గోదావరి పుష్కరాలకు పక్కా ప్రణాళిక...!

**జిల్లా వ్యాప్తంగా 19 పుష్కర ఘాట్ల గుర్తింపు.. భారీగా రానున్న భక్తులు**

- రద్దీ నియంత్రణ, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలపై ముందస్తు చర్యలు?
- అధికారుల సమన్వయంతోనే విజయవంతం: కలెక్టర్ అభిలాష అభినవ్
- భక్తుల భద్రతలో రాజీ లేదు, పటిష్ట పోలీసు బందోబస్తు: ఎస్పీ జానకి షర్మిల



**ప్రభాత సూర్య, ఫిబ్రవరి 26, నిర్మల్ జిల్లా ప్రతినిధి:** వచ్చే ఏడాది అత్యంత వైభవంగా జరగనున్న గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో వారు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాల సమయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భక్తుల రద్దీ నియంత్రణ, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ..గోదావరి పుష్కరాలు జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భక్తులకు కనీస ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ దర్శనానికి, నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు మన జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 19 పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రాంతాల వారీగా విశాలమైన పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. భక్తులకు వసతి, తాగునీరు, శాశ్వత మొబైల్ టాయిలెట్లు, రాత్రి వేళల్లో పటిష్టమైన లైటింగ్ సదుపాయాలను సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు.?జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. పుష్కరాల సందర్భంగా భారీ జనసందోహం వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ స్తంభించిపోకుండా ముందస్తు రూట్ మ్యాప్‌లు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. ఘాట్ల వద్ద తోపులాటలు జరగకుండా, భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరఫున పూర్తిస్థాయి సహకారం అందిస్తామని ఆమె దిశానిర్దేశం చేశారు. ?ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ వీర ధర్మజ మాత ఓంకార ఆశ్రమం 8వ వార్షికోత్సవం

**మాణిక్యేశ్వరి మాత పాదుక ప్రతిష్ట కార్యక్రమం నిర్వహణ.**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి.**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం గ్రామంలోని ఓం శ్రీ శ్రీ శ్రీ సద్గురు రూపా రహిత అహింసా యోగేశ్వర వీర ధర్మజా మాత ఓంకార ఆశ్రమం 8వ వార్షికోత్సవ సందర్భంగా ఈ ఆశ్రమంలో శ్రీ మాణికేశ్వరి మాత ప్రాదుకా ప్రతిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో ప్రతి మనిషికి గురువు వాడేవాడు కీలకం అని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. గురువు అనేవారు లేకపోతే విద్యాబుద్ధులు గాని, సమాజంలోని నాగరికత లాంటి విషయాలు తెలియాలి అన్న గురువు స్థానం ముఖ్యమని తెలిపారు. ఈరోజు నేను సిరిపుర గ్రామానికి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, చాలామంది గురువులు ఇక్కడికి వస్తున్నారనే విషయం తెలుసుకొని గురువుల ఆశీర్వాదం కోసం నేను ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. అలాగే శ్రీ మనికేశ్వరి మాత ఆశీర్వాదంతో, ఇక్కడికి వచ్చిన గురువుల ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరధర్మజ స్వామి, శాంతా నంద స్వామి, దేవదాస్ స్వామి, గౌరవాచార్యులు, మానయ్య స్వామి, రాజయ్య స్వామి, సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సెకండియర్ పరీక్షకు హాజరు హాజరుకాని 286 మంది విద్యార్థులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:-( ప్రభాత సూర్య):** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్మీడియేట్ ద్వితీయ లాంగ్వేజ్ తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ, అరబిక్ పరీక్షల్లో 256 మంది విద్యార్థులు హాజరు కాలేదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 13,117 మంది విద్యార్థులు లాంగ్వేజ్ పరీక్షకు జనరల్ కేటగిరిలో 11,480 మంది విద్యార్థులు ఒకేషనల్ కేటగిరిలో 1637 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా జనరల్ 11,265, మంది విద్యార్థులు, ఒకేషనల్ 1,566 ఉంది విద్యార్థులు, మొత్తం 12,831 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కాగా జనరల్ 215 మంది, ఒకేషనల్ 71 మంది, మొత్తం 286 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని 45 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.



# ఘనంగా విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర ప్రారంభం

**కొండోజు నరసింహాచారి**

**విశ్వకర్మల సమస్యలు ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లేందుకు కదిలిన చైతన్య రథన్ని**

**అంతారం నుండి మంచిర్యాలకు బయలుదేరిన చైతన్య రథయాత్ర్న**

**33 జిల్లాల్లో తిరగనున్న చైతన్య రథన్ని**

**33 జిల్లాల చైతన్యయాత్ర అనంతరం హైదరాబాద్ నడిబొడ్డున ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ్న**



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 26:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అంతారం గ్రామంలో ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర కార్యక్రమశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, చిలిప్ చెడు ఎస్ఐ నర్సింలు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన విశ్వకర్మలు కొన్ని వందల సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు గతంలో ఎంతోమంది నాయకులు, విశ్వకర్మ పెద్దలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఏనాడు వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. విశ్వకర్మ జాతిలో ఎంతోమంది పెద్దలు రాష్ట్ర నాయకులు ఉన్న జాతికి మెలు చేసేవారు కొందరే అన్నారు.ఆ కొందరిలో ఒకరే కొండోజు నరసింహ చారి అని కొనియాడారు. విశ్వకర్మ జాతి కోసం గత పదిహేళ్లుగా ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ప్రారంభించి విశ్వకర్మ జాతీయుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారు మన జాతిలో జన్మించడం విశ్వకర్మ జాతి చేసుకున్న అదృష్టమని అన్నారు. అనంతరం కొండోజు నరసింహ చారి, మాట్లాడుతూ విశ్వకర్మ జాతి కోసం విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇట్టి చైతన్య యాత్ర ని 33 జిల్లాల్లో తిప్పుతూ ప్రతి జిల్లాలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. 411 యాక్టులో సవరణ జరిగే వరకూ ఫారెస్ట్ అధికారులతో వడ్రంగి సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు విశ్వకర్మ దిశ దశ చైతన్యయాత్ర కొనసాగుతూనే ఉంటుందన్నారు. స్వర్ణకారుల వద్ద ఎక్కడైనా అక్రమ దొంగ బంగారం కొన్నారంటూ పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి రికవరీలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనంతోజు నాగరాజు చారి, గంధాల శ్రీనివాస్ చారి, మేడోజు రామరాజు చారి, బిచ్కుంద స్వర్ణకార సంఘం అధ్యక్షులు కృష్ణ చారి, సుంకోజు రమేష్ చారి, కరుణాకర్ చారి, నరేందర్ చారి, సంగమేశ్వర్ చారి, శివ కుమార్ చారి, కమ్మరి కిష్టయ్య చారి, నిరంజన్ చారి, విరాట్ చారి, గోవింద్ చారి,తో పాటు గ్రామ ప్రజలు పోలీస్అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

# కౌన్సిలర్లకు ఘన సన్మాన సభ....





**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రభాత సూర్య:** ఆలేరు లో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు గురువారం రోజున సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మద్దతుకు తగిన విధంగా కౌన్సిలర్లు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి-వెంకటేష్, బేతి రాములు, కొలుపుల హరినాథ్, బొట్ల పరమేశ్వర్,మాదాస్ ఫిలిప్, గ్యాధపాక నాగరాజు, జెల్లి నరసింహులు, జూకంటి ఉప్పలయ్య, కూతాటి అంజన్ కుమార్, సీస మహేశ్వరి, యాట జయ, మొరిగాడి ఇందిర, యండి జమాల్, బన్నీ, ఎండి పాయెజ్, చింటూ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ..



**ఆలేరు, ఫిబ్రవరి 26 ప్రభాత సూర్య:** ఆలేరు అండర్‌పాస్ బ్రిడ్జి /ఆర్‌వోబీ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజున రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అండర్‌పాస్ పనులు సుమారు 80 శాతం వరకు పూర్తయ్యాయని గుర్తు చేశారు. ఆర్‌వోబీ నిర్మాణంతో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు 100 గజాల స్థలాలు కేటాయించామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో పనులు పూర్తి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఇప్పటికీ ఆర్‌వోబీ పనులు అసంపూర్తిగానే ఉన్నాయని విమర్శించారు. వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ ఒకటో వార్డు పాకాల మౌనిక హరీష్, మూడో వార్డు యాట శివ, నాలుగో వార్డ్ బీజని కళ్యాణి మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్, బేతి రాములు, ఆడెపు బాలస్వామి, గ్యాదపాక నాగరాజు, మొరిగాడి వెంకటేష్ గౌడ్, సిరిగిరి విద్యాసాగర్ ,జెల్లి నరసింహులు , కందే సంపత్,మాదాసు ఫిలిప్స్, సారపు సంతోష్, పూల శ్రవణ్, కూతాటి అంజన్ కుమార్, సీస మహేశ్వరి, యాట జయ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బుద్ధునితో నా ప్రయాణం నాటకం

# మార్చి 3 న చూడాలి

### స్వేచ్ఛ, సమానతకు విద్యార్థులే మూలం


**మిర్యాలగూడ ఫిబ్రవరి 26:- (ప్రభాత సూర్):** అసమానతలు, హింస దుఃఖం లేని, కుల మతాల అంతరాలు లేని శాంతితో కూడిన సమతా సమాజాన్ని కలలుగన్న బుద్ధుడు, జ్యోతిరావు పూలే, కబీర్లు తన గురువులుగా ప్రకటించుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారి స్ఫూర్తిలో రాసిన రాజ్యాంగ పు లక్ష్యాల సాధన విద్యార్థుల చేతుల్లోనే ఉందని మరో గ్రంథాలయ ఉద్యమ కారుడు కస్తూరి ప్రభాకర్ అన్నారు. గురువారం కేవిఎమ్ డిగ్రీ కళాశాలలో బుద్ధునితో నా ప్రయాణం పోస్టర్ ను డా ముద్దా రామారావు, డాక్టర్ రాజు , ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధునితో నా ప్రయాణం అన్న నాటకం అంబేద్కర్ పై చూపిన ప్రభావాన్ని , ఇవాల్టి అసమ సామాజిక స్థితిలో కొనసాగుతున్న దుఃఖానికి వేదన కు పీడనకు, కుల మత ఆధిపత్యాలకు పరిష్కారం చూపిన బుద్ధిని బోధనలు ఇవాల్టికి అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు మార్చి 3న జరిగే బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని చూసి స్ఫూర్తి పొందాలన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, విద్యార్థి నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ కాంప్లెక్స్ లో 25 షాపు వారు అద్దె చెల్లించకపోవడంతో సీలు వేసిన మున్సిపల్ అధికారులు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 26:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్టిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెలు చెల్లించని వారి షాపులకు సీలు వేసే పనులకు మునిసిపల్ అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు. కాంప్లెక్స్ లోని అద్దెపై ఉన్న 25 షాపుల యజమానులు 39 నెలల నుండి అద్దెలు చెల్లించకపోవడంతో నోటీసులిచ్చి స్పందించకపోవడంతో రంగంలోకి దిగి 3 షాపులకు సీలు వేయడంతో ఒక్కొక్కరు దిగి వచ్చి చెల్లిస్తామని పేర్కొన్నారని స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. సుమారు రూ. 7.05లక్షల రూపాయలు వసూలయ్యాయని ఆయన తెలిపారు. మునిసిపల్ పరిధిలోని ఇళ్ల యజమానులు, షాపుల యజమానులు, వ్యాపార సంస్థల నిర్వాహకులు, మునిసిపల్ షాపుల్లో అద్దెకు ఉన్న వారు తమ బకాయిలు చెల్లించి పట్టణ సమగ్ర అభివృద్ధికి తొడ్పడాలని ఆయన కోరారు. చెల్లించని వారి ఆస్తులు చట్టపరంగా జప్తు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టిపిఎస్ కట్టేబోయిన అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం






ఆలేరు, ఫిబ్రవరి 26: ఆలేరు మున్సిపాలిటీలో గురువారం టీఆర్ఎస్, బీజేపీకి చెందిన నూతన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బీజని బాలమణి పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఆర్ఎస్ కౌన్సిలర్లు కోమల్ల మౌనిక, బీజని కళ్యాణి, యాట శివకుమార్, బీజేపీ కౌన్సిలర్లు బోట్ల సంపత్, పాసికంటి సంపత్‌లతో కమిషనర్ ప్రమాణం చేయించారు. అనంతరం కౌన్సిలర్లకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు కమిషనర్ కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాద దాడి

- అమెరికా సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న మోడీ ప్రభుత్వం
- కార్మిక, కర్షకుల సమస్యలపై పోరాటాలు ఉధృతం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు
- సంగారెడ్డిలో జరిగిన సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం







**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26:** ప్రపంచ దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాద దాడి పెరుగుతుందని, అమెరికా సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు అన్నారు. ఈరోజు సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్ లో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభ సూచికంగా జెండావిష్క రణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కార్మిక, కర్షకుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. దేశంలో బిజెపి ఆధీనంలోని మోడీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టిందని అన్నారు. అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలతో దేశానికి జరిగే ప్రయోజనం ఏమీ లేదన్నారు. పైగా ఆ ఒప్పందాల ప్రభావం దేశంలోని కార్మికులు, రైతులపై ఉంటుందని తెలిపారు. అమెరికాతో చేసుకుంటున్న ట్రేడ్ ఒప్పందాల వివరాలను ఇప్పటివరకు పార్లమెంట్‌కు గానీ, దేశ ప్రజలకు గానీ తెలియజేయలేదని విమర్శించారు. ఈ చర్య దేశీయ పరిశ్రమలు, ఉపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల జీవనోపాధిపై దాడి జరుగుతుందని అన్నారు. ఈ ఒప్పందాలపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడం దేశాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హాని అని పేర్కొన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య వైశమ్యాలను పెంచి పోషిస్తుం దని, మతాల మధ్య అగ్గి రాజేస్తూ వాటి మధ్యలో కూర్చొని చలికాచుకుంటుందన్నారు. దేశంలో లౌకికవా దాన్ని మంట కలుపుతూ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను దారిమల్లిస్తూ నియంతలాగా దేశాన్ని మోడీ పరిపాలిస్తున్నారని వాపోయారు. దేశంలోని ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ భారతదేశ సంస్థలన్నింటినీ వారికి తాకట్టు పెడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తుందన్నారు. అమెరికా అధ్యక్షులు మన దేశ అంతర్గత విషయాల్లో పెత్తనం చేస్తూ ఉంటే నోరు ఎత్తడం చేతకాని ప్రభుత్వమని చెప్పారు. మోడీ ఓ పక్క మతోన్మాదాన్ని మరోపక్క కార్పొరేట్ వ్యక్తులను అడ్డుపెట్టుకొని దేశంలో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. దేశంలోని పార్లమెంట్లో ప్రజా సమస్యలు చర్చకు రావడం లేని మోడీ తనకు అనుకూలమైన బిల్లులు పాస్ చేయించు కొని పార్లమెంటు మూసేస్తున్నాడని విమర్శించారు. బిజెపి విధానాలను వ్యతిరేకించడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఎర్ర జెండా ఆధ్వర్యానా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు.పార్లమెంట్ సాక్షిగా ఉపాధి హామీ చట్టాన్ని నిరుగార్చారని పేద కూలీల పొట్ట కొడుతున్నారని కూలీలను మభ్యపెట్టి రాముని పేరుతో భజన చేస్తున్నారని ఈ విషయంలో కాంగ్రెస్ సరైన తీరులో స్పందించకపోవడంశోచనీయమన్నారు. రైతాంగానికి ఉచిత విద్యుత్తు గృహాలకు పేదలకు దళిత గిరిజనులకు ఉచిత విద్యుత్తు రద్దు చేసేందుకే విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చారని ఇది రైతాంగం మనుగడకు ముప్పని అన్నారు. అను విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటుపరం చేసి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకే శాంతి బిల్లు తెచ్చారని ఇది ప్రమాదకరమైన ది అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, నర్సింలు, నాయకులు నాగేశ్వర్ రావు, మహిపాల్, లలిత , యాదగిరి, కృష్ణ, విద్యా సాగర్, పాండు రంగారెడ్డి, వాజిద్ అలీ, తది తరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ భూముల కేటాయింపులపై అభ్యంతరం



**తుర్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** తుర్కపల్లి మండల కేంద్రంలో రెవిన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు చాలా తక్కువగా ఉన్నాయని భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయాల విస్తరణ ,ప్రజా అవసరాల కోసం రావాల్సిన స్థలం లేదని తుర్కపల్లి గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ రవికుమార్ గ్రామపంచాయతీ పాలకవర్గం సన్మానించారు. అనంతరం వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కేటాయించకూడదని, ఇప్పటికే కేటాయించిన భూములను కూడా తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ తీర్మానాన్ని తహసిల్దార్ కు అందజేశారు. గ్రామ అభివృద్ధి పనులు, కొత్త ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం, గ్రామపంచాయతీ కార్యాలయ విస్తరణ ,పార్కులు ,కమ్యూనిటీ హాల్ వంటి ప్రజా అవసరాల కోసం భూమి అత్యవసరమని అన్నారు. గ్రామ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న రెవిన్యూ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కంటే వ్యక్తిగత కేటాయింపులు ప్రాధాన్యత పొందకూడదని ప్రభుత్వ భూములు గ్రామ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని అన్నారు. గ్రామంలో అందుబాటులో ఉన్న రెవిన్యూ భూముల వివరాలు భవిష్యత్తు అవసరాల అంచనా ఇప్పటికే జరిగిన కేటాయింపులపై అభ్యంతరాలను స్పష్టంగా వివరించారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సముచిత చర్యలు తీసుకోవాలని కోరారు .గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాల కోసం ఉన్న భూములను కాపాడడం గ్రామపంచాయతీ సర్పంచిగా తన బాధ్యత అని ప్రభుత్వ భూములు గ్రామ ప్రజల సొత్తు అని వాటిని సమాజ ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఇప్పటినుండి గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను ఎలాంటి కేటాయింపులు జరుపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భోయిని అరవింద్, సోమల కర్ణాకర్, బండారి రవి, కోట భాగ్యలక్ష్మి విజయ్, కోట జాన్సన్, గుండబోయిన రమణా రమేష్, తరణి సుమని శ్రీహరి, కాసబోయిన కవిత రాజమౌళి, షేక్ నజీర్, తదితరులు పాల్గొన్నారు

# కుమ్మెర ఘటనపై లోతుగా దర్యాప్తు

### బాధ్యులపై కేసు నమోదు: ఎస్పీ

**నాగర్ కర్నూల్ :** జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ క్రమంలో కుమ్మెర ఘటనపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దేవాలయ పూజారి పెద్ద సాయిలు యాదవ్ సాక్ష్యం ప్రకారం... చిలకేశ్వర మౌనిక, చంద్రకళ అలియాస్ చాకలి కర్రెమ్మ, భౌరమ్మ కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వచ్చిన టైంలో రద్దీ ఎక్కువగా ఉందని.. ఆ సమయంలో వారు బారికేడ్ దాటటానికి ప్రయత్నించారని.. క్యూ లైన్ లో వెళ్లమని చెప్పినందుకు తన బావ కొడుకు గణెళిశ్ కు ఫోన్ చేసి పిలిచిందని తెలిపారు. భౌరమ్మ బావ కొడుకు చాకలి గణెళిష్ కుమ్మెర గ్రామం వార్తలు అనే వాట్సప్ గ్రూప్ లో శ్రీనివాస్ రెడ్డి గురించి అశ్లీల ఆడియో పోస్ట్ చేయటంతో గణెళిశ్ ను శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించాడని తెలిపారు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది గణెళిశ్, చంద్రకళను కొట్టారని అన్నారు. దీంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో శ్రీనివాస్ రెడ్డి తలకు గాయమైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న గణెళిష్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య, పాపపై దాడి గురించి ప్రస్తావించలేదని.. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 20న గణెళిశ్ అతని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ప్రోగ్రెస్ గురించి అడిగారని.. 21న మౌనిక తన రెండు నెలల శిశివు కదలటం లేదని నాగర్ కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి వెళ్లగా... డాక్టర్లు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అని అదే రోజు ఉదయం 7.55 గంటలకు ప్రకటించినట్లు తెలిపారు. హాస్పిటల్ రికార్డు ప్రకారం కుటుంబం మెడికో లీగల్ కేసు, పోస్ట్ మార్టంకు ఒప్పుకోలేదని..పాప తండ్రి గణెళిశ్ తల్లి మౌనిక రిజిస్టర్ లో సంతకాలు చేసారని తెలిపారు.పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం పాపకు లోపల బయట ఎలాంటి గాయాలు లేవని నిర్ధారణ అయ్యిందని.. తెలిపారు. శ్వాసకోశ సమస్య వల్ల నిలోఫర్ లోని ఎన్.ఐ.సీ.యూలో 30 రోజుల పాటు చికిత్స అందించినట్లు తెలిపారు పోలీసులు.ఫిబ్రవరి 22న మౌనిక తాను ఎస్సి అని మరో కంప్లైట్ ఇచ్చిందని... తనను శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దేవాలయ ప్రవేశం కోసం వంద రూపాయలు అడిగి కులం పేరుతో దూషించాడని తిట్టడంతోపాటు కొట్టాడని ఆరోపించింది.



## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

### శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

### నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య** నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

## విద్యుత్ సరఫరాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది

### మూడు డిస్కంల పరిధిలో 18 వేల మంది నియామకం

### మండలిలో ప్రశ్నలకు మంత్రి సమాధానం

**అమరావతి,ప్రభాత సూర్య :** లైన్‌మెన్‌ల నియామకంపై ఏపీ శాసనమండలిలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా మండలి సభ్యులు, ఆలపాటి రాజా, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు అడిగిన ప్రశ్నకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం క్షేత్ర స్థాయి సిబ్బంది చాలా అవసరమని తెలిపారు. క్షేత్రస్థాయి విద్యుత్ అవసరాల కోసం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌లో నియమించుకున్నామని వివరించారు. 18 వేల మంది మూడు డిస్కంల పరిధిలో వివిధ పద్ధతుల్లో నియామకమై పని చేస్తున్నారని అన్నారు. 5580 మంది ఎనర్జీ అసిస్టెంట్‌లకు ట్రైనింగ్ ఇచ్చి వారి సర్వీసులను ఉపయోగించుకుంటామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఏఈల కొరతపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, నియామకాలను త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నామన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా ఫీడర్ బైఫరికేషన్ చేసి వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ ఇస్తామని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనుల కోసం సుమారు రూ. 8 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 70 శాతం ఆర్డీఎస్ఎస్ పనులు ఇప్పటికే పూర్తి చేశామని వివరించారు. ఏప్రిల్ నాటికి వంద శాతం ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో తుఫానులను తట్టుకునేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ నిర్మిస్తున్నామని వెల్లడించారు. వరదల సమయంలో డిస్కంలకు అతీతంగా సిబ్బంది పని చేసి అంతరాయాలు లేకుండా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు విధి రాత కాదు -నిర్లక్ష్య ఫలితం

### ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతకు బ్రాండ్ అంబాసిడర్ కావాలి

### అరైవ్ ఆలైవ్" అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న.

### మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్





**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 26 :** రోడ్డు ప్రమాదాలు విధి రాత కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవ్వరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన “ అరైవ్ ఆలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లా లోని నర్సాపూర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో బీవీఆర్ఐటి కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని అన్నారు. భారతదేశంలో ప్రతిరోజూ సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలుకోల్పోతున్నారని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందగా, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు.మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా, 631 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాకుండా, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకే సంబంధించినవని తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలను జిల్లా ఎస్పీ వివరించారు. ప్రతి సంవత్సరం నమోదయ్యే హత్యల సంఖ్యతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల్లో మరెన్నో రెట్లు ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇటీవల శంకరంపేట్ మండలంలో ఒకే ద్విచక్ర వాహన ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటన సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారని, ప్రముఖ కుటుంబాలు కూడా రోడ్డు ప్రమాదాల బాధను అనుభవించాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ ద్విచక్ర వాహనాలు నడిపే రైడర్, పిలియన్ ఇద్దరూ ×ూ× ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు,అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయరాదని,మైనర్లు డ్రైవింగ్ చేయరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని మరోసారి గుర్తు చేస్తూ, మన కుటుంబాల భద్రత కోసం, మన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి హెల్మెట్లను బహుమతులుగా అందజేశారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

### కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం

### సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని బిజెపి

### మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల అవినీతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు.

కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత 'ఫెవికల్' బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు. సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కుమ్మెర ఘటనపై లోతుగా దర్యాప్తు

### బాధ్యులపై కేసు నమోదు: ఎస్పీ

**నాగర్ కర్నూల్,ప్రభాత సూర్య :** జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ క్రమంలో కుమ్మెర ఘటనపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దేవాలయ పూజారి పెద్ద సాయిలు యాదవ్ సాక్ష్యం ప్రకారం... చిలకేశ్వర మౌనిక, చంద్రకళ అలియాస్ చాకలి కర్రెమ్మ, భౌరమ్మ కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వచ్చిన టైంలో రద్దీ ఎక్కువగా ఉందని.. ఆ సమయంలో వారు బారికేడ్ దాటటానికి ప్రయత్నించారని.. క్యూ లైన్ లో వెళ్లమని చెప్పినందుకు తన బావ కొడుకు గణెళిశ్ కు ఫోన్ చేసి పిలిచిందని తెలిపారు. భౌరమ్మ బావ కొడుకు చాకలి గణెళిష్ కుమ్మెర గ్రామం వార్తలు అనే వాట్సప్ గ్రూప్ లో శ్రీనివాస్ రెడ్డి గురించి అశ్లీల ఆడియో పోస్ట్ చేయటంతో గణెళిశ్ ను శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించాడని తెలిపారు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది గణెళిశ్, చంద్రకళను కొట్టారని అన్నారు. దీంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో శ్రీనివాస్ రెడ్డి తలకు

గాయమైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న గణెళిష్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య, పాపపై దాడి గురించి ప్రస్తావించలేదని.. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 20న గణెళిశ్ అతని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ప్రోగ్రెస్ గురించి అడిగారని.. 21న మౌనిక తన రెండు నెలల శిశివు కదలటం లేదని నాగర్ కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి వెళ్లగా... డాక్టర్లు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అని అదే రోజు ఉదయం 7.55 గంటలకు ప్రకటించినట్లు తెలిపారు. హాస్పిటల్ రికార్డు ప్రకారం కుటుంబం మెడికో లీగల్ కేసు, పోస్ట్ మార్టంకు ఒప్పుకోలేదని..పాప తండ్రి గణెళిశ్ తల్లి మౌనిక రిజిస్టర్ లో సంతకాలు చేసారని తెలిపారు.పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం పాపకు లోపల బయట ఎలాంటి గాయాలు లేవని నిర్ధారణ అయ్యిందని.. తెలిపారు. శ్వాసకోశ సమస్య వల్ల నిలోఫర్ లోని ఎన్.ఐ.సీ.యూలో 30 రోజుల పాటు చికిత్స అందించినట్లు తెలిపారు పోలీసులు.ఫిబ్రవరి 22న మౌనిక తాను ఎస్సి అని మరో కంప్లైట్ ఇచ్చిందని... తనను శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దేవాలయ ప్రవేశం కోసం వంద రూపాయలు అడిగి కులం పేరుతో దూషించాడని తిట్టడంతోపాటు కొట్టాడని ఆరోపించింది.

# బెంగళూరులో ఏఎంబీ సినిమాస్... డాల్బీ విజన్ ఆస్వాదించిన మహేశ్ బాబు

## తమ కలలను సాకారం చేస్తున్న ఏఎంబీ బృందాన్ని చూసి గర్వంగా ఉందన్న మహేశ్





టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఇటీవల బెంగళూరులో పర్యటించారు. అక్కడ కొత్తగా ప్రారంభమైన తమ ఏఎంబీ సినిమాస్ మల్టీప్లెక్స్‌ను ఆయన సందర్శించారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా డాల్బీ విజన్ టెక్నాలజీతో ఏర్పాటైన ఈ థియేటర్‌లో సినిమా చూసి అద్భుతమైన అనుభూతిని పొందానని వెల్లడించారు. ఈ సందర్భంగా తనపై అభిమానులు చూపిన ప్రేమకు ముగ్ధుడైన మహేశ్, తన సంతోషాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "సౌత్ ఇండియాలోనే మొదటి డాల్బీ విజన్‌ను మా ఏఎంబీ సినిమాస్ బెంగళూరులో అనుభవించడం చాలా ప్రత్యేకంగా అనిపించింది. నన్ను చూడటానికి ఎంతో దూరం నుంచి వచ్చిన అభిమానులను కలవడం కూడా అంతే సంతోషాన్నిచ్చింది. బెంగళూరు చూపిన ఈ ప్రేమకు నేను వినమ్రుడినయ్యాను. గాలి నిండా ప్రేమే నిండిపోయింది" అని మహేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా, తమ కలలను సాకారం చేయడానికి అహర్నిశలు శ్రమించిన ఏఎంబీ సినిమాస్ బృందాన్ని చూసి గర్వంగా ఉందని ప్రశంసించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఏఎంబీ సినిమాస్ విజయవంతంగా నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బెంగళూరులోనూ తమ బ్రాంచ్‌ను విస్తరించడం ద్వారా మహేశ్ బాబు వ్యాపార రంగంలో మరో ముందడుగు వేశారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలు, మహేశ్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# ఆయనే నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు: వరలక్ష్మి శరత్ కుమార్

## డైరెక్టర్ గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన వరలక్ష్మి

తన విలక్షణ నటనతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నటి వరలక్ష్మి శరత్‌కుమార్. సీనియర్ నటుడు శరత్ కుమార్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి వచ్చిన వరలక్ష్మి... ఆ తర్వాత ఇండస్ట్రీలో తన కాళ్లపై తాను నిలబడింది. ఇప్పుడు దర్శకురాలిగా తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. డైరెక్టర్ గా తన మొదటి చిత్రం 'సరస్వతి'తో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ... "డైరెక్టర్ గోపీచంద్ మలినేని సార్ నా గురువు, మెంటార్, గైడ్. ఆయన కారణంగానే నేను ఈ రోజు ఇక్కడ ఉన్నాను. ఆయనే నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు" అంటూ ఆమె భావోద్వేగానికి గురైంది. ఇండస్ట్రీలో అమ్మాయిలు సర్వైవ్ అవడం చాలా కష్టమని, వారికి సపోర్ట్ ఇవ్వాలని ఆమె కోరింది. కనబడకుండా పోయిన కూతురి కోసం ఒక అమ్మ ఎంత దూరం వెళుతుందో చూపించే కథాంశంతో 'సరస్వతి' తెరకెక్కుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రియమణి, ప్రకాశ్ రాజ్ తదితరులు నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దోసా డైరీస్ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# గేమ్‌మాస్టర్ ఎవరు?

'మీరు నా నుంచి ఏం కోరుకుంటున్నారో.. ఏం మిస్ అవుతున్నారో అనే విషయాలన్నింటిని నేను గమనిస్తున్నా. 'ఫలక్‌నుమా దాస్' తీయకముందు నాలో ఓ కసి ఉండేది. ఈ సినిమాకు ముందు అది పదింతలు పెరిగింది. పిల్లలు, సున్నిత మనస్కులు ఈ సినిమాకు దూరంగా ఉండండి' అన్నారు విశ్వక్‌సేన్. ఆయన కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన మూవీ 'కల్ట్'. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కాకరాల నిర్మిస్తున్నారు. ఇండియన్ తొలి స్లాషర్ జానర్ (హింస, రక్తపాతంతో కూడిన) మూవీగా వాస్తవ సంఘటనల ప్రేరణతో ఈ చిత్రాన్ని రూపొందించారు. శనివారం టీజర్‌ను లాంచ్ చేశారు. గోవా పబ్‌లో పార్టీ హోస్ట్ మొదలుపెట్టే ఓ ప్రాణాంతకమైన ఆటలో ఓ మిత్రబృందం ఎలా చిక్కుకుంది? ఒక్కొక్కరిని హతమారుస్తూ ముందుకుసాగే ఈ కథలో అసలు గేమ్ మాస్టర్ ఎవరు? అతను రక్షకుడా? ప్రమాదకారుడా? అనే ప్రశ్నలతో టీజర్ ఆసాంతం ఉత్కంఠను పంచింది. ఈ సినిమాలో వందమంది కొత్త నటీనటులున్నారని విశ్వక్‌సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర మాటల రచయిత తరుణ్‌భాస్కర్, సంగీత దర్శకుడు రవిబస్రూర్‌తో పాటు చిత్ర ప్రధాన తారాగణమంతా పాల్గొన్నారు. గాయత్రీ భరద్వాజ్, తారక్ పొన్నప, మురళీశర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, నిర్మాత, దర్శకత్వం: విశ్వక్‌సేన్.

# గర్భవతిగానే సినిమా చేశా: లావణ్య త్రిపాఠి

## సినిమా మొదలైన తర్వాత తనకు ప్రెగ్నెన్సీ అని తెలిసిందని వెల్లడి

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో యాక్టివ్‌గా కొనసాగుతోంది. ఇటీవలే ఆమె పండంటి బాబుకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు, ఆమె ప్రధాన పాత్ర పోషించిన 'సతీ లీలావతి' మార్చి 6న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా యాంకర్ సుమ కనకాలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లావణ్య తన ప్రెగ్నెన్సీ సమయంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకుంది. "ఈ సినిమా పనులు మొదలైన తర్వాత నాకు ప్రెగ్నెన్సీ అని తెలిసింది. సినిమాకు 'నో' చెబితే నిర్మాతలకు నష్టం అవుతుందని భావించాను. అందుకే గర్భవతిగానే షూటింగ్ చేశాను. వాంతులు అయ్యాక కూడా సెట్‌కి వెళ్లేదాన్ని. మైగ్రేన్ వచ్చినప్పుడు టాబ్లెట్స్ వేసుకుని షూట్ చేసేదాన్ని" అని లావణ్య వెల్లడించింది. యాక్షన్ సన్నివేశాలు చేయాల్సి వచ్చినప్పుడు ఎంతో భయం వేసేదని, ప్రతి షెడ్యూల్ ముగిసిన తర్వాత ఆసుపత్రికి వెళ్లి చెకప్ చేయించుకునేదాన్నని చెప్పింది. మూడు నెలల్లోపే షూటింగ్ పూర్తి చేసేలా ప్లాన్ చేశారని తెలిపింది. డ్యాన్స్ సీక్వెన్స్ సమయంలో కూడా భయం వేసిందని, కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ తన పరిస్థితిని అర్థం చేసుకుని స్టెప్స్ సర్దుబాటు చేశారని చెప్పింది. బేబీ బంప్ కనిపించకుండా కాస్ట్యూమ్స్ లూజ్‌గా డిజైన్ చేయించారని వెల్లడించింది. నాలుగో నెలలో కొన్ని సన్నివేశాలు ప్యాచ్‌వర్క్ చేయాల్సి వచ్చిందని తెలిపింది. ఇంట్లోవాళ్లు మొదట భయపడినా, చివరికి పూర్తి సపోర్ట్ ఇచ్చారని, ముఖ్యంగా భర్త వరుణ్ చాలా అండగా నిలిచారని లావణ్య చెప్పింది. డాక్టర్లు ఎక్కువ ప్రయాణాలు చేయొద్దని చెప్పారని... అయితే, షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగేది కాబట్టి పొద్దున్నే లేచి వెళ్లడం కష్టంగా అనిపించేదని తెలిపారు. "ప్రెగ్నెన్సీ విషయం షూటింగ్ టీమ్‌కు మొదట్లో తెలియదు. తెలిస్తే ప్రత్యేకంగా చూస్తారేమోనని భయంతో చెప్పలేదు" అని ఆమె వెల్లడించింది.





# గాడ్స్ అండ్ సోల్జర్స్

రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ద్విభాషా చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్'. ఆరి అరుజునన్, రాజ్‌తరుణ్, భరత్, అమూ అభిరామి, కిశోర్ ఇందులో ప్రధాన పాత్రధారులు. సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకున్నది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. వాస్తవిక సంఘటనలతో వాణిజ్య అంశాల మేళవింపుగా ఈ సినిమా రూపొందుతున్నదని, ఈ సినిమాకోసం అందరూ ప్రాణం పెట్టి పనిచేశారని, కథాపరంగా, సాంకేతికంగా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని పంచే సినిమా ఇదని, త్వరలోనే టీజర్‌ని విడుదల చేయనున్నామని, సినిమా విడుదల తేదీని త్వరలో తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు.



# గ్లోబల్ స్టార్ కాబోతున్న ప్రియమణి!

## ఇండో-అమెరికన్ మూవీలో నటించబోతున్న ప్రియమణి

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్లిన ప్రియమణి... పలు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇప్పుడు హాలీవుడ్ మూవీలో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇండో-అమెరికన్ చిత్రంలో ప్రియమణి ప్రధాన పాత్రకు ఎంపికయింది. బాలీవుడ్ నటుడు మోహిత్ రైనాతో కలిసి ఆమె ఈ అంతర్జాతీయ చిత్రంలో నటించబోతోంది.హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను అమెరికాకు చెందిన రెడ్ బైసన్ ప్రొడక్షన్స్, ముంబైలోని అజూర్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థలు అధికారికంగా ప్రకటించాయి.భారతీయ, అమెరికా సంస్కృతుల కలయికతో, ఒక వలస కుటుంబం ఎదుర్కొనే భావోద్వేగపూరిత ప్రయాణమే ఈ సినిమా కథాంశం. హాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలకు పనిచేసిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుండటం గమనార్హం. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో ప్రారంభం కానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.